بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ     وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 12.06.2015 (Telugu)

**అల్లాహ్ తఆలా వరములను స్మరించుట, వాటిని గతము కంటే అధికముగా ప్రస్తావించుట తప్పనిసరి. విశ్వాసుల హృదయములో ఇదే అల్లాహ్ తఆలా ప్రేమను కలిగించును. అల్లాహ్ తఆలా శుభము, వరములు మరింత హెచ్చించుటకు అతని వినయ, విధేయత ఉద్రేకము కలుగును. జర్మనీ సభ, ఇతర కార్యక్రమములలో అల్లాహ్ తఆలా శుభములు కలిగినవి. అల్లాహ్ తఆలా శుభములు మరింత పెరుగుచూ పోవుటకు ఈ శుభములపై కృతజ్ఞత తెలుపుచూ అల్లాహ్ తఆలా ఆస్థానములో మరింత మొకరిల్లవలెను.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 12.06.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహ్ పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. గుర్తుంచుకొనుము! మానవుడు అనుక్షణం, ప్రతి స్థితిలో దుఆ చేస్తుండవలెను. రెండవది وَأَمَّا بِنِعْمَةِ رَبِّكَ فَحَدِّثْ (అజ్జుహా: 12 – అనగా నీ ప్రభువు వరములను నీవు తరచుగా ప్రకటించుచుండుము.) ఇట్లనిరి. అల్లాహ్ తఆలా అందించిన వరములను ప్రకటించుచుండవలెను. దీనితో అల్లాహ్ తఆలా ప్రేమ హెచ్చించును. అతని వినయ, విధేయత కొరకు ఒక ఉద్రేకము కలుగును. అల్లాహ్ తఆలా వరముల దృశ్యము మనము ప్రతి రోజు చూచెదము. కాని నేను ప్రయాణములో వెళ్లినప్పుడు అల్లాహ్ తఆలా వరములు అనేక రెట్లు అధికమగును. అల్లాహ్ తఆలా తన అనుగ్రహముతో కార్యక్రమములతో శుభములు కలిగించును. ఇస్లాం నిజమైన సందేశము కూడ చాలా అధికముగా ప్రజల వరకు చేరుతుంది. అనంతరం ప్రజలపై దాని ప్రభావము కూడ పడును. గత రోజులలో నేను జర్మనీలో పర్యటించితిని. జర్మనీ వార్షిక సభ (జల్స సాలానా)లో పాల్గొనుట అసలు ఉద్దేశము అయినప్పటికి దాని వెంట అల్లాహ్ తఆలా స్వయముగా ఇస్లాం నిజమైన పరిచయము, బోధన ప్రజలకు అందే విధముగా ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేయుచుండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశించిన విధముగా మానవుడు ప్రతి స్థితిలో దుఆ చేయుచుండవలెను. నిశ్చయముగా అది లేనిదే మనము ఒక్క అడుగు కూడ ముందుకు వేయుట కష్టమే. స్వచ్ఛందంగా అల్లాహ్ తఆలాను యాచించవలెను. అల్లాహ్ తఆలా ఇందుకు అనుగ్రహించుగాక! మరల ఇట్లనిరి. దుఆతో అల్లాహ్ తఆలా వరములున్నప్పుడు లేదా మన దుఆ, ప్రయత్నము కంటే అధికముగా అల్లాహ్ తఆలా స్వయముగా తన లక్షణముల మహిమలు చూపుచూ తన వరములను అనేక రెట్లు పెంచి ప్రసాదించినప్పుడు అల్లాహ్ తఆలా వరములను స్మరించుట, వాటిని గతము కంటే అధికముగా ప్రస్తావించుట తప్పనిసరి. విశ్వాసుల

హృదయములో ఇదే అల్లాహ్ తఆలా ప్రేమను కలిగించును. అల్లాహ్ తఆలా శుభము, వరములు మరింత హెచ్చించుటకు అతని వినయ, విధేయత ఉద్రేకము కలుగును. జర్మనీ సభ, ఇతర కార్యక్రమములలో అల్లాహ్ తఆలా శుభములు కలిగినవి. ఇస్లాం, అహ్మదియ్య సంస్థ సందేశము ఈ రోజులలో విస్తృతంగా దేశ కోణములకు వ్యాపించినది లేదా అందినది. అల్లాహ్ తఆలా వరములను అధికముగా ప్రస్తావించవలెనని ఇది మనకు గుర్తు చేయును. జర్మనీ జమాఅత్ ప్రత్యేకముగా అధికముగా కృతజ్ఞతలు తెలుపవలెనని ఇది మనకు గుర్తు చేయును. అల్లాహ్ తఆలా శుభములు మరింత పెరుగుచూ పోవుటకు ఈ శుభములపై కృతజ్ఞత తెలుపుచూ అల్లాహ్ తఆలా ఆస్థానములో మరింత మోకరిల్లవలెను.

హృయదముల వరకు చేరుట అల్లాహ్ తఆలా వరములు లేనిదే అసాధ్యము. అల్లాహ్ తఆలా కోరనిదే ఎవరి హృదయము వరకు మానవుడు చేరలేడు. మానవుడు శతవిధాలా ప్రయత్నించినా అల్లాహ్ తఆలా కోరనిదే ఏ సందేశము ప్రభావము చూపలేదు. కొన్ని సార్లు ఉద్రేకపూరితమైన ఉపన్యాసములు కూడ ఎటువంటి ప్రభావము చూపవు. కాని ఒక సాధారణ, అందరికి అర్థమయ్యే రీతిలో మాట్లాడినచో విషయము ప్రభావము చూపును. దీని దృశ్యములు మనకు సభలో కన్పించినవి. అక్కడికి వచ్చిన ఇతర అతిథుల ప్రతిస్పందన ద్వారా ఇది బహిర్గతమైనది. ఇప్పుడు వాటిని నేను క్లుప్తముగా ప్రస్తావింతును. అల్లాహ్ తఆలా కృపానుసారము జర్మనీలో తూర్పు ఐరోపా, పొరుగు దేశముల నుండి పాల్గొనుటకు చాలా మంది వచ్చియుండిరి. అహ్మదీయులతో సంప్రదింపులు యున్నందున జమాఅతేతరులు, ముస్లిమేతరులు కూడ వాస్తవము తెలుసుకొనుటకు వత్తురు. తద్వారా వర్తమాన ఇమామ్ దాసుల ప్రభావము వారిపై పడడంతో అందులో ప్రవేశింతురు, బైఅత్ చేయుదురు. వీరందరితో భేటి జరిగినది. ప్రశ్నోత్తరాలు జరిగినవి. కొందరి ప్రతిస్పందనలను ప్రవేశపెట్టెదను.

అల్బానియా నుండి పదహారు మంది వచ్చియుండిరి. సభ కార్యక్రమాలు చూసి ఇద్దరు బైఅత్ కూడ చేసిరి. ఒక మిత్రులు ఎర్విన్ జీపా (Ervin Xhepa) గారు తమ సతీమణితో సభలో పాల్గొనిరి. వీరిద్దరు న్యాయ శాఖకు చెందినవారు. వీరు స్వయముగా అహ్మదీయులు. కాని వీరి సతీమణి సభలో పాల్గొనకంటే ముందు బైఅత్ చేయలేదు. కాని అల్‌హందులిల్లాహ్! సభలో పాల్గొని, సమావేశమైన తర్వాత వారు బైఅత్ చేసిరి. సభ అనుభవములు ఎంతో అసాధారణమైనవి, ప్రేమానురాగము, నిస్వార్థ సేవ బహిర్గతమును వారు చూచిరని తెలిపిరి.

మరొక మిత్రులు ఇబ్రాహీమ్ తుడ్‌షిలా (Ibrahim Turshilla) గారు భేటి సమయమున నేను అహ్మదీ అగుచున్నానని ప్రకటించిరి. బైఅత్ చేసి ప్రవేశించిరి. ఈ నిర్ణయము తీసుకొనుటలో నేను చాలా ఆలస్యము చేసినాను. అయినను నేను పూర్తి విశ్వాసముతో చేరుచున్నాను, నా ఈ నిర్ణయము ఎంతో సరియైనదని అభిప్రాయపడిరి.

కొసోవా నుండి మరొకరు అగ్రోన్ (Agron) గారొచ్చిరి. వారిట్లనిరి. గత సంవత్సరం కూడ వచ్చినాను. కాని గత సంవత్సరం కంటే ఏర్పాట్లలో అసాధారణమైన విస్తార, స్పష్టమైన మార్పు అనుభవించినాను.

మెసిడోనియా నుండి వచ్చిన మరో అతిథి సభలో పాల్గొని ఇట్లనిరి. దీని స్మృతులతో తిరిగి పోతున్నాను. సభ ఏర్పాట్లు ఎట్లున్నవనగా మరొక సంస్థ అతి కష్టముతోనే చేయగలరు. ఒక పెద్ద దేశము కూడ ఇంతటి ప్రమాణముతో చేయలేదని నేననగలను. మెసిడోనియాకు చెందిన మరొకరు ఇట్లనిరి. నేను జీవితములో మొదటి సారి ఇంత మంచి ప్రజలతో భేటి అయినాను. ఇప్పుడిక్కడ నాకు లభించిన ఇస్లాం సందేశము నన్ను అత్యధికముగా

ప్రభావితము చేసెను. మెసిడోనియా నుండి వచ్చిన మరో అతిథులు ఇట్లనిరి. సభలో మిదటి సారి పాల్గొన్నాను. నా కొరకు సర్వము క్రొత్తగా యుండెను. ఇస్లాంలో ఇటువంటి సంస్థ కూడ యున్నట్లు నాకు మొదటి సారి తెలిసినది.

మెసిడోనియా బృందములో యున్న మరో అతిథి డ్రాగాన్ (Dragan) గారిట్లనిరి. ముస్లిములతో మొదటి సారి ఇంత సమీపముగా నాకు పరిచయమైనది. ఇస్లాం బోధన గురించి గల ఉపన్యాసములను విన్నాను. మమ్ములను ఎప్పటి నుండో తెలిసినవారిగా ఇక్కడి ముస్లిములను స్వాగతించినారు. బోసిన్యా నివాసి ఒకరు ఇట్లనిరి. గతములో వారికి జమాఅత్‌తో ఇంత గట్టి సంబంధము లేకుండెను. కాని అహ్మదియ్య జమాఅత్ ఇమామ్‌తో సమావేశమైన తర్వాత ఒక అసాధారణ మార్పు ఏర్పడినది. జమాఅత్ ప్రత్యేకముగా ఖలీఫతుల్ మసీహ్ కొరకు హృదయములో చాలా గౌరవము ఏర్పడినది.

క్రోషియన్ బృందములోని ఒక సభ్యులు యాసీపా (Josipa) గారిట్లనిరి. వార్షిక సభకు రాక ముందు నేను వర్తమాన అధినేత పుస్తకము World crisis and pathway to peace ను చదివినాను. ఇదే విధముగా 2014,15 సంవత్సర శాంతి సింపోజియంలోని ఖలీఫతుల్ మసీహ్ రెండు ఉపన్యాసములను చదివినాను. కొన్ని సమస్యలలో జమాఅత్ అధినేత కఠినముగా యుంటారని, కఠిన స్వభావికులని నేను ఊహించితిని. కాని భేటీ అయిన తర్వాత ఈ ఊహ దూరమైనది. అనంతరం జమాఅత్ గురించి మరింత పరిశోధన వారు చేయసాగిరి.

హంగ్రీ నివాసులైన ఒక మిత్రులు మేజేఈ (Mezei) గారిట్లనిరి. పోలీస్ శాఖలో వివిధ పదవులపై పని చేసిరి. వీరు ధార్మికంగా క్రైస్తవులు. వారు తమ భావాలను ఇట్లు తెలిపిరి. చిన్నా, పెద్దా ప్రతి ఒక్కరు పరస్పరం సలాం చేయుచుండిరి. అనురాగముతో కలుస్తెండెను. నాకు వీరి భాష అర్థం కాకున్నను వీరు ప్రేమను పంచుచున్నారని వీరి హావభావాలతో నాకు అర్థమైనది. నేనొక నూతన ప్రపంచమును చూసినాను. తూర్పు నుండి పడమర వరకు ఇటువంటి సన్నివేశాన్ని నేను చూడలేదు. హంగ్రీకే చెందిన మరొకరు గాబోర్ పీటర్ (Gabor Peter) గారిట్లనిరి. వీరు ధార్మికంగా యూదులు. సభలో పాల్గొనక ముందు కొన్ని సార్లు తర్కవాదానికి దిగేవారు. కాని వారు నాతో భేటి అయిన తర్వాత ఇట్లు అభిప్రాయపడిరి. హంగ్రీలో జమాఅత్‌నకు ఏ అవసరమున్నా ఎటువంటి సమస్య అయినా సహాయము చేయుటకు నేను సిద్ధము. ఈ మార్పులను అల్లాహ్ తఆలా సృష్టించుచున్నాడు.

సెంట్రల్ రిపబ్లిక్ ఆఫ్ ఆఫ్రికాకు చెందిన మరో మిత్రులు సులేమాన్ గారు జర్మనీలో యుంటున్నారు. నాకు సభ ఆహ్వానము అందినప్పుడు 50 లేదా 100 మందితో కూడిన ప్రచార సమావేశముండును, కొన్ని మాటలుండును, విందు యుండును, అనంతరం అందరు తమ తమ ఇంటికి వెళ్లిపోవుదురని నేను భావించితిని. కాని నేనిక్కడికి వచ్చిన తర్వాత నా అభిప్రాయము పూర్తిగా మారిపోయినది. వేల సంఖ్యలో ప్రజలు గుమికూడిరి. సభ సన్నివేశ మంత్రజాలము నుండి నేను బటయ పడలేక పోతున్నాను. ఇక్కడి ప్రతి వస్తువు మంత్రజాలముతో కూడినది. మీ ప్రచార పద్ధతి భిన్నమైనది. ఇదే పద్ధతిలో ప్రచారము చేసినచో దురదృష్టవంతుడు తప్ప ఎవరు నిరాకరించరు. మోంటినెగ్రూ నుండి వచ్చిన మరొకరు రాఘిబ్ షప్తాఫీ (Ragip Shaptafi) గారిట్లనిరి. నేను ఉపన్యాసములను విన్నాను, ఏర్పాట్లను చూసినాను. చాలా అసాధారణమైనవి.

రాఘిబ్ గారు ఇంకా ఇట్లు తెలిపిరి. మోంటినెగ్రూ ముస్లిములలో అహ్మదియ్య జమాఅత్ నవూజుబిల్లాహ్

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించరని సాధారణముగా ప్రబలినది. కాని జమాఅత్‌ను సమీపముగా చూసిన వారికి మౌల్వీలు ప్రచారము చేసిన ఈ విషయము అసత్యమని వెంటనే తెలిసిపోవును. బెల్జియంలో నివాసముంటున్న మరాకిష్‌కు చెందిన మరొక మిత్రులు ఇట్లనిరి. నేను నా భావాలను వెల్లడించలేక పోతున్నాను. ఈ ఆధ్యాత్మిక సన్నివేశము నా మనసు లోతుల వరకు ప్రభావము చూపెను. ఇస్లాం నిజమైన చిత్రము నాకిక్కడ కనిపించినది.

ఒక జర్మనీ మిత్రులు హేకూ ఫర్‌హీంకల్ గారిట్లనిరి. అహ్మదియ్యత్ గురించి ఏమైనా తెలుసుకొనుటకు నాకిది మొదటి సందర్భము. వారన్నదంతయము సత్యమని నా గురించి వారనిరి. మానవులందరు దీనిని ఆచరించడం ప్రారంభించినచో ప్రపంచమంతటా శాంతి ఏర్పడును.

జజాయిర్ కోమ్రూజ్‌కు చెందిన క్రొత్తగా బైఅత్ చేసిన హాస్లీ అన్ఫాన్ గారిట్లనిరి. మూడు వారాల క్రితమే వారు బైఅత్ చేసిరి. నేను ముస్లిముగా యుంటిని. కాని నాకు స్థిరత్వం లభించేది కాదు. నిన్న ఖలీఫతుల్ మసీహ్ వెనుక జుమా ప్రార్థన చదవగా చాలా అనందము కలిగెను. జీవితములో మొదటి సారి నమాజ్‌లో రోధించినాను.

ఒక విద్యార్థి ఎడ్‌గ్రోస్ ఇట్లనిరి. ఇక్కడి సభకు రాక ముందు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఇస్లాం గురించి నా అభిప్రయాములో చాలా తప్పుడు ఊహాచిత్రం ఏర్పడెను. కాని ఉపన్యాసములు విని, సభ కార్యక్రమము చూసి అంతా భిన్నముగా అనిపించినది. ప్రజల వ్యవహారము ఎంతో అనుకూలముగా యుండెను. నిజమైన ఇస్లాంను నేడు మీలో చూచుచున్నాను. ఇదే విధముగా చాలా మంది అభిప్రాయములున్నవి. లెథువీనియా నుండి వచ్చిన మరో న్యాయవాది ఇట్లు అభిప్రాయపడిరి. నేను సభలో పాల్గొని చాలా ప్రభావితమైనాను. నేను మీ ఖలీఫా ఉపన్యాసములను విన్నాను. ఇస్లాం గురించి ఇది నాకు నూతన అనుభవము. ఇక్కడికి వచ్చి నాకు నిజమైన ఇస్లాం బోధన గురించి తెలిసినది.

బోసిన్యాకు చెందిన మరొకరు ఇట్లనిరి. ఒక సజీవ దేవుని ఊహాచిత్రమును ఖలీఫతుల్ మసీహ్ ప్రవేశపెట్టిరి. దేవుడు నేడు కూడ సజీవముగా యున్నాడని అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే ప్రకటించుచున్నది, చూపించుచున్నది. జర్మనీ-బెల్జియం సరిహద్దులో నివాసముంటున్న మరో ముస్లిం మిత్రులు ఇట్లనిరి. జర్మనీ సభకు రాక ముందు నేను ధర్మమును, జమాఅత్‌ను శ్రద్ధగా చూసేవాడిని కాదు. కాని సభలో పాల్గొని నా మనోభావాలు పూర్తిగా మారిపోయినవి.

సీరియా నివాసులు అబ్దుల్లాహ్ గారున్నారు. వీరి తండ్రి చాలా సంవత్సరముల నుండి అహ్మదీయులు. వీరు తమ తండ్రితో రష్యాలో యుండేవారు. కానిప్పుడు చదువు కొరకు హాలెండ్‌లో యుంటున్నారు. వారి తండ్రి ద్వారా వారికి సందేశమందుచుండెను. కాని వారింకా బైఅత్ చేయలేదు. సభలో పాల్గొనిన తర్వాత అల్లాహ్ తఆలా నాకు సంకేతము చూపినందున నేను బైఅత్ చేయదలచినాననిరి. రాత్రి నేను అల్లాహ్ తఆలాతో చాలా దుఃఖము, రోధించుచు దుఆ చేసి నిద్రించితిని. స్వప్నములో ఇట్లు చూచితిని. పెద్ద గోడపై స్పష్టమైన అక్షరాలతో అల్‌అహ్మదియ్య అని వ్రాసియున్నది. అందులో అసాధారణమైన కాంతి వికసించుచున్నది. జర్మన్‌తో నేను (అనగాహుజూర్) ఉపన్యాసము చేయుచున్నప్పుడు నేను మనసులో ఒక సంకేతము కోరితిని. ఇంతలోనే ఖలీఫతుల్ మసీహ్ వెంట వారి సమీపములో నిలబడే అవకాశము నాకు లభించవలెనని కోరిక కలిగెను. ఆ తర్వాత కొద్ది సేపటిలోనే ఒక నిమిషం కొరకు నాకు కునుకు వచ్చినట్లు అనిపించెను. నేను వేదికపై ఖలీఫతుల్ మసీహ్ వెంట నిలిచినట్లు నాకు అనిపించెను. అనంతరం సత్యము స్పష్టమైనదని వారనిరి. వారు బైఅత్ చేసిరి.

అల్‌జజాయిర్‌లోని ఒక మిత్రులు ఇట్లు అభిప్రాయపడిరి. ప్రతి సారి సభలో పాల్గొనడంతో నా విశ్వాసము అసాధారణముగా హెచ్చించుచున్నది. ప్రతి సారి అల్లాహ్ తఆలా అసమాన సహాయ దృశ్యములను చూచుచున్నాను. నేను స్వర్గములో యున్నట్లు సభో భావించినాను. تَحِيَّتُهُمْ فِيهَا سَلَامٌ (ఒకరు మరొకరికి సలాం కానుకను అందించును) ను గుర్తు చేయును. ఇటలీ నుండి వచ్చిన ఒక క్రైస్తవ అతిథి ఇట్లనిరి. ఇటలీలోని ఒక సంస్థ Religion of peaceకు జనరల్ సెక్రెటరి వీరు. వాటికన్ సిటిలో చాలా పేరుప్రఖ్యాతలు గలవారు. వారు ఇటలీకి తిరిగిపోయిన తర్వాత తమ స్వంత పత్రికలో ఒక వ్యాసము వ్రాసిరి. దానిని వేల సంఖ్యలో ప్రజలు పఠింతురు. వార్షిక సభ సన్నివేశము ఆశ్చర్యకరమైనదని నేను అంగీకరించవలసి వచ్చినదని వారు తమ వ్యాసములో వ్రాసిరి.

సభలో పాల్గొన్న ఒక సీరియన్ వైద్యులు ఇట్లు అభిప్రాయపడిరి. క్రమశిక్షణతో కూడిన ఇంతటి సంస్థను నా జీవితములో నేనెన్నడు చూడలేదు. మేము ఆరుగురిని చూడలేము. ఇక్కడ సుమారు నలభై వేల ప్రజలు గుమికూడినను ఎటువంటి తోపులాట లేదు. నేను హృదయపూర్వకముగా హజ్రత్ మిర్జా గారిని, ఖలీఫా గారిని, జమాఅత్‌ను గౌరవించుచున్నాను. నేను బరాహీనె అహ్మదియ్య పూర్తిగా చదివినాను. దైవ ప్రమాణము! 19వ శతాబ్దములో ఇస్లాం రక్షణకు ఇటువంటి పుస్తకము అరబ్‌లో గాని, మరో దేశములో గాని వ్రాయబడలేదు. అల్లాహ్ తఆలా వారి మనసును కూడ తెరిచి, స్వీకరించే అనుగ్రహము ప్రసాదించుగాక!. అల్లాహ్ కృపానుసారము చాలా ఆసాధారణమైన అభిప్రాయములు వెలువడినవి. నేను కొన్నింటిని మాత్రమే ప్రస్తావించినాను. వీటిని కూడ క్లుప్తముగా ప్రస్తావించినాను. సభ శుభములు అనంతముగా యుండును.

కొన్ని విషయములు సూచించదగినవి యుండును. అతిథులు సిగ్గు వలన సూచించలేరు. ఇక్కడ ఇద్దరు స్త్రీలు సూచించినవారున్నారు. స్త్రీలలో కూర, రొట్టెలు అధికముగా వృథా అగుచున్నట్లు నేను చూచితిని, అనేక విశిష్టతలు యున్న చోట ఈ లోపమును కూడ దూరము చేయుటకు ప్రయత్నించవలెనని అల్బానియకు చెందిన ఒక స్త్రీ అనిరి. కనుక జర్మనీ యాజమాన్యము ప్రత్యేకముగా లజ్న (స్త్రీల) విభాగము కూర, రొట్టెలను వృథా చేయకూడదని భోజనము చేసేవారికి సూచించుచుండవలెను.

మెసిడోనియా నుండి వచ్చిన మరో స్త్రీ నివాసము గురించి సూచించుచు నివాసము చాలా దూరముండెను. మేము చాలా దూరము ప్రయాణించి రావలసియున్నందున అలసిపోయేవారమని అభిప్రాయపడిరి. జర్మనీ నిర్వహకులు ఇటువంటి వారి కొరకు సమీపములోనే ఏర్పాట్లు చేయవలెను.

అనంతరం ఆఖిన్, హేసిన్ నగరములలో నిర్మించిన మస్జిదుల ప్రారంభోత్సవమును హుజూరె అన్వర్ ప్రస్తావించిరి. అనంతరం వీటిలో పాల్గొనిన జమాఅతేతర అతిథుల అభిప్రాయములను ప్రస్తావించిరి. అఫ్సర్ జల్స సాలానా కూడ కొన్ని విషయములను వ్రాసుకొనిరి. తమ లోపములను తామే వ్రాసుకొనుట కూడ ఉత్తమము వైపు తీసుకెళ్లును. వీటి వైపు మున్ముందు శ్రద్ధ వహించవలెను. ఒకటి ప్రజలు చెత్త పారవేయుట, పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించకపోవడం. ప్రజలు ఇటువైపు శ్రద్ధ వహించవలెను. ఒకరు మరొకరికి పరిశుభ్రత గురించి సూచించవలెను. వంటశాలలో ఒకే రకమైన భోజనము వండగలమని కొందరన్నారు. పాస్తా మొ॥ లేదు యుండవలెనని కొందరు విమర్శించిరి. వాస్తవానికి అహ్మదీయులు ఆధ్యాత్మిక భోజనము చేయుటకు ఇక్కడికి వత్తురు. కనుక అహ్మదీయులు ఇటువంటి మాటలు మాట్లాడకూడదు. లభించినది భుజించవలెను. ఇక ముందు కూడ ఒకే భోజనము వండబడును. కొన్ని సార్లు కొందరు కార్యకర్తలు కొన్ని విషయములలో

కఠినమగుదురు. దీని వలన కొందరికి బాధ కలుగును. ఒకరికి ఏదైనా అవసరమున్నచో నియమములను ప్రక్కకు పెట్టి ఆ అవసరము పూర్తి కాగలిగినచో పూర్తి చేయవలెను. కార్యకర్తలు మృదువు, సౌకర్యవంతముగా వ్యవహరించవలెను.

మొత్తంమీద ఈ సారి వార్షిక సభ ఏర్పాట్లు ఎంతో మెరుగ్గా యుండెను. అఫ్సర్ జల్స సాలానాతో పాటు వారి బృందం గత సంవత్సరముల కంటే చాలా మంచిగా పని చేసినారు. కొన్ని చిన్న చిన్న లోపములు పెద్ద పెద్ద ఏర్పాట్లలో యుండును, వాటి వైపు దృష్టి సారించవలెను. ఇన్షాఅల్లాహ్ మున్ముందు ఇంకా మంచి ఏర్పాట్లు జరుగును. అల్లాహ్ తఆలా అందరికి మంచి ప్రతిఫలము నొసంగుగాక! అందరు చాలా కష్టపడి పని చేసినారు. అంచనాకు మించి అతిథులు వచ్చినను అందరికి పరుపులు అందించినారు. ఒక రాత్రి సమస్య ఎదురైనను మరుసటి రోజు అంతా సర్దుకుపోయినది. చాలా మంచి పద్ధతిలో పరిష్కారమైనది. గత సంవత్సరం ధ్వని విషయములో గల లోపములు అల్లాహ్ తఆలా కృపానుసారము ఈసారి దూరమైనవి. గతము మాదిరిగానే నేను కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

స్త్రీ, పురుషులు ఉత్తరములు వ్రాసి జల్స సాలానా మన వారి కొరకు ఆధ్యాత్మిక, సంస్కరణపరంగా ప్రగతికి కారణమగునని వ్యక్తపరతురు. అటులనే ఇతరులకు ఇస్లాం నిజమైన సందేశము అందించే అవకాశము నాకు కూడ లభించును. ఇటే విధముగా బైఅత్‌లు కూడ అగును. నిర్వహకులకు తెలిసినంత వరకు బైఅత్ చేయుటకు కొందరు సిద్ధముగా యుండని వారు నాతో భేటి అయిన సమయములో కొన్ని ప్రశ్నలు అడిగిన తర్వాత బైఅత్‌కు సిద్ధమైనారు. ఏ ఏ శుభము, ఉపకారము పట్ల మానవుడు కృతజ్ఞత తెలుపగలడు. అల్లాహ్ తఆలా మనపై చేయుచున్న ఏ ఏ వరమునకు కృతజ్ఞతలు తెలుపగలము. ఈ శుభములను జమాఅత్ కాపాడుకొనునట్లు అల్లాహ్ చేయుగాక! క్రొత్తగా బైఅత్ చేసిన వారిని కూడ మంచి రీతిలో మనలో ఇమిడించుకోగలము గాక! ఈ సభ శుభములు మరింత విస్తరించుగాక! జమాఅత్‌లో చేరిన వారందరికి కూడ శాశ్వతముగా ఈ శుభముల నుండి భాగము పొందుటకు అనుగ్రహించుగాక! నిజమైన కృతజ్ఞులుగా మనము అగుటకు అల్లాహ్ అనుగ్రహించుగాక! (ఆమీన్)

కీ॥.శే॥గౌ॥ ముహమ్మద్ దీన్ దర్వేష్ గారి భార్య గౌ॥ రషీద బేగం గారు 1 జూన్ 2015 తేదీన ఖాదియాన్‌లో మృతి చెందిరని తెలుపుచు వారి సద్గుణములను హుజూరె అన్వర్ ఖుత్బా జుమా ముగింపులో ప్రస్తావించిరి. వారి సంబంధీకుల జమాఅత్ సేవలను కూడ తెలిపిరి. నమాజ్ తర్వాత పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

✡ ✡ ✡

*Summarised by: Majlis Ansarullah Bharat*
*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*
*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*

**సయ్యిద్నా హుజూరె అన్వర్ ఆమోదముతో మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ 25 జూలై 2015 నుండి 15 అక్టోబర్ 2015 వరకు డైమండ్ జూబ్లి (వజ్రోత్సవము) జరుపుకుంటున్నది.**